






# అలవికాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

- రైతు సమస్యలపై బిఆర్ఎస్ ఉద్యమం
- 7న కలెక్టరేట్ ఎదుట ధర్నా
- ప్రోటోకాల్ పాటించకుండా ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అవమానిస్తున్నారు
- అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు
- ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలకు కూడా గత ప్రభుత్వంలో సరైన గౌరవం లభించింది
- జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి

# క్యాన్సర్ రోగులను ఆర్థికంగా ఆదుకుంటా.


ఈనెల 7న సంగారెడ్డి రామ మందిర్లో జరిగే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కూతురు జగ్గారెడ్డి వివాహానికి రాత్రి 8 గంటలకు అందరూ హాజరై తన కూతురును ఆశీర్వదించాలని మల్కాపూర్ చింతల్ ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల సమావేశంలో సోమవారం తెలిపారు.



# రైతు సాధికారతే సమైక్యతకు శాశ్వత హేతువు

- సర్దార్ పటేల్ దృష్టిలో గ్రామీణ అభివృద్ధి నుంచే జాతీయ ఐక్యత
- గవర్నర్ జిషుదేవ్ వర్మ
- గీతం యూనివర్సిటీ లో జాతీయ చర్చాగోష్టి' ప్రారంభం
- చంపారన్ నుండి చిత్రకూట్ వరకు రైతు ఉద్యమాలపై విశ్లేషణ

3



# పత్తి సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**రైతులకు అవగాహన కల్పించిన మండల వ్యవసాయ అధికారి నరేష్**

**రాయపోల్ ఆగస్టు 04 ప్రజా జ్యోతి** పత్తి పంట సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నరేష్ రైతులకు సూచించారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని చిన్నమాసాన్ పల్లి గ్రామ పరిధిలోని ప్రత్తి పంటను సోమవారం పరిశీలించారు. ఈ సందరరేగా మాట్లాడుతూప్రస్తుతం పత్తి పంటలో రసం పీల్చి పురుగుల ఆశించే అవకాశం ఉందని కావున పత్తి పంట వేసిన రైతులు వీటి నివారణ కోసం అసిటామిప్రిడ్ 20% 100 గ్రాములు ఎకరానికీ లేదా ఫిప్రోనిల్ 400మి లి ఎకరానికి ం థయోమిథాక్జామ్25% 100 గ్రాములు ఎకరానికీ వేప నూనె 1000 మీ లీ ఎకరానికి కలిపి పిచికారి చేసి పత్తిలోనీ తెల్ల దోమ , పచ్చ దోమ, పెనుబంక లాంటి రసం పీల్చే పరుగులు నివారించి మంచి ఫలితం పొందవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. అదే విధంగా నానో యూరియా ప్లస్ గురించి రైతులకు వివరించటం జరిగింది, నానో యూరియా ప్లస్ పిచికారి చెయ్యటం ద్వారా ప్రస్తుతం ఉన్న బెట్ట పరిస్థితుల నుండి



పంటలను కాపాడుకోవచ్చు అని అదే విధంగా పంటలకు కావలసిన నత్రజని కూడా మొక్కలకు లభిస్తుంది అని రైతులకు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కవిత మరియు రైతులు పాల్గొన్నారు.

# రామంచ విద్యార్థికి నగదు బహుమతి

**చిన్నకోడూరు ప్రజాజ్యోతి ఆగస్టు 4** మండలంలోని రామంచ విద్యార్థి నగదు ప్రశంస పత్రం అందుకున్నారు హైదరాబాదు రవీంద్ర భారతిలో నిర్వహించిన మాచిరాజు బాలసాహిత్య పీఠం ఆద్వర్యంలోనిర్వహించిన బాలల కథా పోటీ లో 2025లో జి.ప.ఉ.పా రామంచ లో 8వ తరగతి విద్యార్థినీ బాసంపల్లి ఐశ్వర్య రాసిన రెండు తెలుగు రాష్ట్రాలలో నిర్వహించిన 541 కథలో "సోమరి కథకు ప్రోత్సాహక,నగదు బహుమతితోపాటు, ప్రశంసాపత్రం, చందమామ కథల పుస్తకమును అందుకున్నారు .ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత డాక్టర్. పత్తిపాక మోహన్, మాచిరాజు బాల సాహిత్య పీఠం వ్యవస్థాపకులు మాచిరాజు కామేశ్వరరావు , కంతేటి చంద్ర ప్రతాప్ , డాక్టర్. దాసరి వెంకటరమణ , చొక్కాపు వెంకటరమణ ,సాహితి వేత్తలచేతుల మీదుగా అందుకున్న



సందరరేగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయబ ృందం, గ్రామస్తులు తల్లిదండ్రులు అభినందించారు

## అధికారిక పర్యటనలో మొదటి సారి రాష్ట్ర అధ్యక్షుని రాక

**- కార్యకర్తలు బలంగా ఉన్నా నిర్దేశం చేయలేని నాయకత్వం**

**- బిజెపిలో గ్రూపుల విభేదాలు వీడేనా**

**పెద్దపల్లి :** పెద్దపల్లిజిల్లాలో బిజెపికి కార్యకర్తలు, అభిమానులు మెండుగానే ఉన్నా వారికి సరైన దిశా నిర్దేశం చేసే నాయకులు లేకపోవడమే పెద్ద అవరోదంగా మారిందనేది బహిరంగ రహస్యం. ఇక్కడ రెండు గ్రూపులుగా మారిన నాయకత్వంతో ఆ పార్టీ కార్యకర్తలు అయోమయంలో పడి పోయారు. ప్రస్తుతం రాష్ట్ర బిజెపి పగ్గాలు చేపట్టిన రామచంద్ర రావు ద్వారా ఈ సమస్యకు ఫుల్ స్టాప్ పడుతుందనే భావన కార్యకర్తలు, క్రింద స్థాయి నాయకుల్లో ఆశలను చిగురింప చేస్తున్నాయి. గతంలో ఇద్దరు రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసినా ఎవరు కూడా ఇలా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేదు. కాగా పెద్దపల్లి నియోజకవర్గం లో రెండు వర్గాలుగా రాజకీయాలు సాగుతున్నాయి. ఒకటి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, మరొక వర్గం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వున్న దుగ్యాల ప్రదీప్ కుమార్. అయితే గత శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ దుగ్యాలకు ఇవ్వగా ఆయనకు ఆ పార్టీ స్థానిక నాయకులు పూర్తి స్థాయిలో మద్దతుగా నిలువ లేకపోయిందనే ప్రచారం జోరుగా సాగింది. ఇక వీరిద్దరూ కూడా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉండరనే అపవాదు కూడా బిజెపిలో బలమైన వాదన చోటు చేసుకున్నది. గతంలో కూడా ఆదినాయకత్వం ఇక్కడ ప్రత్యేక దృష్టి సారించలేదు పైగా గ్రూపు రాజకీయం. దీంతో చాలా మంది పార్టీలోని ఓ వర్గం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు లోపాయి కారంగా మద్దత్తుగా నిలిచారనే ఆరోపణలు ఉన్నాయి.

## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**ప్రజావాణి ఫిర్యాదులు 43**

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల :** ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత,ఆర్డీవో లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, డీఆర్డీవో రఘు వరన్,డీపీవో మధన్ మోహన్,వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి యువజన కాంగ్రెస్ నాయకులు



**నంగునూరు( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలనే డిమాండ్‌తో, ఎన్ ఎస్ యూ ఐ, యువజన కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ బయలుదేరారు. సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్, ఎన్ ఎస్ యూ ఐ పట్టణ అధ్యక్షుడు సాదుల సాయి ప్రతాప్, ఎన్ ఎస్ యూ ఐ, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి రాకేష్ యాదవ్, ఎన్ ఎస్ యూ ఐ, జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మత్ అలీ, కర్రె మధు, నాయకం సాయి కుమార్ ఢిల్లీకి పయనమయ్యారు. ఈ బ ృందం ఢిల్లీలో ముఖ్య నాయకులను కలవనున్నారు. బీసీ హక్కుల సాధనలో భాగంగా తమ డిమాండ్లను మానవహక్కుల కమిషన్, ఇతర సంబంధిత కేంద్ర సంస్థల ద ృష్టికి తీసుకెళ్లనున్నారు. బీసీ వర్గాలకు న్యాయం జరగాలని, రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం లభించాలని వారు కోరుతున్నారు. ఈ దిశగా కేంద్రం వెంటనే నిర?యం తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగం పెంచాలి

**ఎంపీడీవో బాలయ్య**




**రాయపోల్, ఆగస్టు 04 ప్రజా జ్యోతి:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచి తొందరగా పూర్తి చేయాలని రాయపోల్ ఎంపీడీవో బాలయ్య అన్నారు. ఎంపీఓ శ్రీనివాస్‌తో కలిసి సోమవారం రాయపోల్ మండలం టెంకంపేట గ్రామపంచాయతీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తొందరగా పనులు ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తి చేసిన వారికి వెంటనే లక్ష రూపాయల బిల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులతో మాట్లాడు తూ.. ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసే విధంగా క ృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పంచాయతీ కార్యదర్శి శశికుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే.. బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల :** జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 19 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు.

# పేదల కోసం పనిచేసేదే.. కేంద్ర ప్రభుత్వం



ఇంటింటి ప్రచారంలో భాజపా నాయకులు



**నర్సాపూర్(ప్రజాజ్యోతి)** కేంద్ర ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుందని ఆ పార్టీ నాయకులు కొనియాడారు. సోమవారం మండలంలోని గూడెం గడ్డ గ్రామంలో మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించేందుకు గడపగడపకు తిరుగుతూ 'మహాజన్ సంపర్క్ అభియాన్' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి జెండాను ఆవిష్కరించి, దేశ ప్రధాని నరేంద్ర కరపత్రాలను గ్రామంలోని ప్రతి ఇంటికి అందజేశారు. ఈ సందర్భంగా భాజపా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, తమ పార్టీని ఆదరించి ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఇంచార్జ్ జయశ్రీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ కౌన్సిలర్ గోద రాజేందర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి చిన్న రమేష్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ రమణారావు, మాజీ కౌన్సిలర్ సంఘసాని సురేష్, మాజీ కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పాపగారి పెద్ద రమేష్ గౌడ్, మండల అధ్యక్షులు నాగేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు, బిజెపి నాయకులు ఆంజనేయులు గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు గుండం శంకర్ , నర్సాపూర్ పట్టణ ఉపాధ్యక్షులు రాజు, నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, గూడెంగడ్డ బూత్ అధ్యక్షులు నరసింహులు, బిజెపి నాయకులు మహేష్, సంజీవ్, లక్ష్మణ్ యాదవ్, నర్సాపూర్ నియోజకవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామానికి చెందిన కుమ్మరి బస్వరాజు గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని సోమవారం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, వెంకట్ రెడ్డి, దశరథ రెడ్డి, పాండు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 14 దరఖాస్తులు.

తాసిల్దార్ బి.అశోక్



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను తహ సిల్దార్ అశోక్ స్వీకరించారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ రేషన్ కార్డ్ మంజూరు పై అధిక దరఖాస్తులు వచ్చినట్లుతెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 14 దరఖాస్తులు వచ్చినట్లు, వచ్చిన దరఖాస్తులకు క్షేత్రస్థాయిలో పరిశీలించి సముచిత తేదీ ప్రకారం సమస్య పరిష్కారమయ్యే విధంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజు, ఎంపీడీవో సత్తయ్య, ఎంపీ ఓ శ్రీనివాస్, ఏవో గణేష్, విద్యాధికారి దశరథ్, ఏపీఓ వీరప్ప, వివోఏ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సాధికారతే సమైక్యతకు శాశ్వత హేతువు



సర్దార్ పటేల్ ద ృష్టిలో గ్రామీణ అభివ ృద్ధి నుంచే జాతీయ ఐక్యత
గవర్నర్ జిషు?దేవ్ వర్మ
గీతం యూనివర్సిటీ లో జాతీయ చర్చాగోష్ఠి' ప్రారంభం
చంపారన్ నుండి చిత్రకూట్ వరకు రైతు ఉద్యమాలపై విశ్లేషణ



**ప్రజాజ్యోతి/పటాన్ చెరు (ఆగస్టు04)** భారతదేశం సామాజికంగా, ఆర్థికంగా ద ృఢంగా నిలవాలంటే గ్రామీణ సమాజం అభివ ృద్ధి చెందాల్సిందే. గ్రామీణ జన జీవనానికి పునాది రైతాంగ సాధికారతేనని తెలంగాణ గవర్నర్ జిషు?దేవ్ వర్మ స్పష్టంచేశారు. దేశ సమైక్యతకు ప్రధానమైన మూలాధారం వ్యవసాయ రంగమేనని, అలాంటి రైతుల హక్కులకు గొంతుకగా నిలిచిన నేత సర్దార్ వల్లభాయ్ పటేల్ స్థానం విశిష్టమైందన్నారు. గీతం విశ్వవిద్యాలయం హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ పాఠశాల రాజకీయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభమైన "సర్దార్ వల్లభాయ్ పటేల్, రైతులు: చంపారన్ నుంచి చిత్రకూట్ వరకు" అనే జాతీయ చర్చాగోష్ఠి' ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పటేల్ కేవలం సంస్థాన విలీన నేతకేం కాదు... రైతు పక్షపాతి కూడా "స్వాతంత్ర్యం అనంతరం 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ పటేల్ చారిత్రాత్మక పాత్ర పోషించారు. కానీ, ఆయన రైతుల కోసం చేపట్టిన ఉద్యమాలు, నడిపిన పోరాటాలు తక్కువగా ప్రచారం పొందాయి. 1928లో బార్డోలి సత్యాగ్రహంలో ఆయన నాయకత్వం రైతులకు న్యాయం సాధించడంలో కీలకం అని పటేల్ జీవితం కేవలం రాజకీయ పరిమితుల్లో కాకుండా సామాజిక స్ఫూర్తితో కూడిన ఉద్యమ గాథ" అని గవర్నర్ అన్నారు. గ్రామీణ అభివ ృద్ధి లేని అభివ ృద్ధి వాస్తవం కాదని, గ్రామాలే దేశానికి నాడీ వ్యవస్థ" అని అన్నారు. వ్యవసాయ కుటుంబాల్లో జీవనం గడుపుతున్న కోట్లాది భారతీయుల భవిష్యత్తు ఆలోచించే దిశగా యువత ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఐక్యతకు ప్రతీకగా 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న గుజరాత్ ప్రభుత్వ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. సంజయ్ జోషి మాట్లాడుతూ "సర్దార్ పటేల్ ఆశయాలకు స్మారక చిహ్నంగా స్థాపించిన స్టాట్యూ ఆఫ్ యూనిటీ యువతకు ప్రేరణనిస్తుంది. భారతీయ సమైక్యతకు ఆయన చూపిన మార్గం ఆదర్శంగా నిలుస్తుంది. యువత ఆ స్ఫూర్తిని నిగూఢంగా గ్రహించాలి" అని అన్నారు. శ్యామ్ ప్రసాద్ పై రచన బహుమతి చర్చాగోష్ఠి'లో సామాజిక సమరస్థ మంచ్ జాతీయ కన్వీనర్ కె. శ్యామ్ ప్రసాద్ చేసిన సేవలను గుర్తు చేస్తూ, ఆయనపై రాజ్‌మోహన్ గాంధీ రచించిన పుస్తకాన్ని వేదికపై ఉన్న అతిథులకు బహూకరించారు. ఈ చర్చాగోష్ఠి'లో ప్రముఖులు, విద్యావేత్తలు, పరిశోధకులు పాల్గొన్నారు. డా. వసంత్ కుమార్ ఆర్.పటేల్ సర్దార్ పటేల్ విశ్వవిద్యాలయం, గుజరాత్ ప్రొఫె. వై.ఎల్. శ్రీనివాస్ గిరిజన కేంద్ర విశ్వవిద్యాలయం, ములుగు డా. షీలా రెడ్డి ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం డీన్ డా. గోపాల్ రెడ్డి యూజీసీ మాజీ సభ్యుడు ప్రొఫె. సుధాకర్ రెడ్డి, వంశీ క ృష్ణా?రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భాజపాలు చేరిన యువకులు



**మెదక్ (ప్రజాజ్యోతి )మెదక్ పట్టణంలోని** 25 వ వార్డు నుండి పంది ముక్కుల మనోజ్ యాదవ్ ఆధ్వర్యంలో యువకులు సోమవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు సుపరిపాలనకు అదేవిధంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మెదక్ కు చేస్తున్న అభివ ృద్ధికి పనులకు ఆకర్షితులై బిజెపి మెదక్ జిల్లా కార్యాలయంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యదర్శి ఆంజనేయులు, మనోజ్ తో పాటు చేరిన యువకులు కుమార్, శ్రీకాంత్, విలాస్ రాజు, శివకుమార్, రఘు గౌడ్, సాయి, అరుణ్, వినయ్, మరికొందరు యువకులు పాల్గొన్నారు

# క్యాన్సర్ రోగులను ఆర్థికంగా ఆదుకుంటా.




ఈనెల 7న జయారెడ్డి వివాహానికి అందరు రావాలని పిలుపు.
కార్యకర్తల సభలో కంటతడి పెట్టిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.


**కొండాపూర్ ప్రజా జ్యోతి** ఈనెల 7న సంగారెడ్డి రామ మందిర్లో జరిగే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కూతురు జగ్గారెడ్డి వివాహానికి రాత్రి 8 గంటలకు అందరూ హాజరై తన కూతురును ఆశీర్వదించాలని మల్కాపూర్ చింతల్ ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల సమావేశంలో సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గంలో ఉన్న క్యాన్సర్ రోగులను ఆర్థికంగా ఆదుకుంటానని అలాగే ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ పాలై హాస్పిటల్ ఖర్చులకు ఆర్థికంగా ఇబ్బందులకు గురైనట్లయితే వారికి అండగా ఉండి ఆర్థిక సహాయం చేస్తానని అలాగే కార్యకర్తల కూతుర్లు కానీ, చెల్లెళ్లు కానీ వివాహ ఖర్చులకు ఆర్థికంగా అండగా ఉంటానని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఆర్థికంగా ఒకరిపై ఆధారకుండా స్వయంగా గెలిపే లక్ష్యంగా సిద్ధం కావాలని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. నవంబర్ నెలలో ప్రతి మండలంలో జగ్గారెడ్డి పర్యటన ఉంటుందని అన్నారు.



బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలలో చేసిన అప్పుకు ప్రస్తుతం ప్రభుత్వం వద్ద ఖజానా ఖాళీ ఉందని అన్నారు. కార్యకర్తల సమావేశంలో కంటతడి పెట్టిన జగ్గారెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమావేశాన్ని సంగారెడ్డిలో గ్రాండ్ గా నిర్వహించిన సందరాన్నీ జగ్గారెడ్డి గుర్తు చేశారు. ఆ సమయంలో తన వద్ద డబ్బులు లేవని కష్టకాలంలో పార్టీ నాయకుడు చేర్యాల ఆంజనేయులు 2017లో తన భార్య పేరు పై ఉన్న 4 ఎకరాల భూమిని అమ్మి డబ్బు సహాయం చేశాడని గుర్తు చేసుకుని 20 నిమిషాలు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఎప్పుడు జోష్ గా నవ్వుతూ, మంచి ఉత్సాహంగా ఉండే జగ్గారెడ్డి కన్నీరు పెట్టుకోవడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు వద్దు సార్ అంటూ ఓదార్చే ప్రయత్నం చేశారు. తీవ్ర భావోద్వేగానికి గురైన ఆయన చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, పేట మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, పార్టీ జనరల్ సెక్రెటరీ సర్పంలు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మల్లారెడ్డి,మారేపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశం గౌడ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సునీల్. కొండాపూర్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కొండాపూర్ కురుమ సంఘం యువత అధ్యక్షునిగా గొల్ల రాములు.

సంఘం బలోపేతానికి ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేస్తా.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని గిర్మాపూర్ గ్రామానికి చెందిన నిఫూ గొల్ల రాములు కురుమ సంఘం కొండాపూర్ మండల యువత అధ్యక్షునిగా సోమవారం నియమితులయ్యారు. ఈ నియామకం సంగారెడ్డి జిల్లా యువత అధ్యక్షుడు శ్రీకాంత్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాములు మాట్లాడుతూ జిల్లా నాయకత్వం, సంఘం పెద్దలు నాపై ఉంచిన విశ్వాసానికి ఎంతో క ృతజ్ఞుడన్నారు.సంఘం బలోపేతానికి ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేసి, యువతను చైతన్యవంతం చేస్తాఅని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీహరి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పుష్ప నగేష్,మునిపల్లి మాజీ జెడ్పిటిసి మీనాక్షి, సాయి కుమార్,సంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, మండల సంఘం యూత్ నాయకులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా దత్తగిరిలో శ్రావణ సందడి వేడుకలు

సిద్దేశ్వరానందగిరి మహారాజ్



**జహీరాబాద్,ఆగష్టు 04( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ ఝరాసంగం ప్రతి ఒక్కరూ ధర్మం వైపు నడుస్తూ మన సంస్క ృతి, సంప్రదాయా లను కాపాడాలని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, సిద్దేశ్వరా నందగిరి మహారాజ్ పేర్కొన్నారు. శ్రావణ మాసం సందర్భంగా ఆశ్రమంలో ఉదయం నాదస్వరం, గణపతి పూజ, గోపూజ, వేద పారాయణం నిర్వహించారు. జ్యోతిర్లింగాలకు నిత్యం రుద్రాభిషేకం, సహస్రబిల్వార్చన, ఇష్టలింగ పూజ, బసవ స్తోత్రం, భజన సంకీర్తన కార్యక్రమాలు నిత్యం కొనసాగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు మహారాష్ట్ర, కరా?టక భక్తులు హాజరై పూజలు నిర్వ హించారు. వేద విద్యార్థులు నిర్వహిస్తున్న వేద పారాయణంతో ఆశ్రమ పరిసరాలు వేద మంత్రాలకు ప్రతిధ్వనిస్తున్నాయి. సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు భక్తులకు ప్రవచనా మ ృతం అందించారు. శ్రవణం అంటే వినడ మని, ప్రతి ఒక్కరూ మహర్షులు, పీఠాధి పతులు చెప్పేది శ్రద్ధగా విని ధర్మం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కాగా ఆశ్రమ ఉత్తర పీఠాధిపతి సిద్దేశ్వరానందగిరి మహారాజ్ అర్ధచాతుర్మాస దీక్ష కొనసాగు తోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో మాత శ్రీ అనసూయ మాత, మాత, నందినీశ్రీగిరి, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో అభివృద్ధి చేస్తా,




ప్రజల సేవ కోసమే మైనంపల్లి సర్వీస్,
30 సంవత్సరాలుగా ప్రజల కోసమే సేవ,,,
అధికారం కోసం పాకులాడలేదు,
మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,,,


ప్రజా జ్యోతి రామాయంపేట ఆగస్టు 4,,,,,, సొంత నిధులతో మైనంపల్లి సర్వీస్ సమితితో నియోజకవర్గంలో అభివ ృద్ధి చేస్తానని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు ఆయన రామాయంపేట పట్టణ పరిధిలోని వినాయక క ృషింగ్ మిషన్ ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఏ పదవి లేకుండా అధికారం లేకుండా ప్రజలకు అనుబంధంగా మంచినీరు ట్యాంకుల ద్వారా సప్లై చేయడమే కాకుండా పేద పెళ్లికూతురులకు ఆర్థిక సాయం చేసి ప్రజల హ ృదయాల్లో నిలిచిపోయమన్నారు ఎట్టి పరిస్థితిలో సేవా అభివ ృద్ధి కార్యక్రమాలకు వెనుకకు తగ్గేది లేదన్నారు ఎమ్మెల్యే రోహిత్ రావు పరంగా అభివ ృద్ధి చేస్తే మాత్రం



మైనాపల్లి సర్వీస్ తో రామాయంపేట మండలం తో పాటు మెదక్ నియోజకవర్గాన్ని అభివ ృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు కోమటిపల్లి తాండ రోడ్డు గత రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిందని దారంతా రాళ్ల కంకరతో కష్టంగా ఉందని తండావాసులు తెలపడంతో ఆయన రెండు నెలల్లో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు తెలంగాణతోపాటు కాంగ్రెస్ ముందుకు వెళుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాత్రావు బ్లాక్ కమిటీ అధ్యక్షుడు ఏసు గారి రమేష్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు చిలుక గంగాధర్ సుందర్ సింగ్ దేమే యాదగిరి రామాయంపేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి కోనాపూర్ సిద్ద రాములు సాగర్ శంకరయ్య హనుమంతరావు లంబాడి బాబు నాగేష్ పచ్చంటి రాము వినాయక కేసర్ రాజిరెడ్డి సుంకోజి దామోదర్ ఇసుక ప్రకాష్ ఎనీ శెట్టి అశోక్ ఎనిశెట్టి సంతోష్ వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అలవికాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం



**-రైతు సమస్యలపై బిఆర్ఎస్ ఉద్యమం**

**-7న కలెక్టరేట్ ఎదుట ధర్నా**

**-ప్రోటోకాల్ పాటించకుండా ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అవమానిస్తున్నారు**

**-అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు**

**-ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలకు కూడా గత ప్రభుత్వంలో సరైన గౌరవం లభించింది**

**-జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి**

**-నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి**

**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 04** మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, మెదక్ జిల్లా సీనియర్ పార్టీ నాయకులు కాంటారెడ్డి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అలవికాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని, మళ్లీ పాత రోజులను ప్రజల ముందటికి తెస్తున్నారని, 2014 ముందు ఎలాగైతే గత ప్రభుత్వాలలో రైతులు మందు సంచుల కోసం లైన్లో చెప్పులు, ఆధార్ కార్డులు పెట్టారో ఇదే తరహాలో నేటి ప్రజా పాలనా అని చెప్పుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అదే పరిస్థితి దాపురించిందన్నారు.రైతులకు సన్న వడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేసిన ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా, మెదక్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ వద్ద మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన జిల్లా రైతులతో భారీ ధర్నా కార్యక్రమం ఉంటుందని ఈ సందరరేగా ఆమె తెలియజేశారు. అనంతరం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడుతున్న కానీ ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని, మెదక్ జిల్లాలో సగటు వర్షపాతాలు నమోదు కాక రైతులు ఆకాశానికి చూస్తూ ఉంటే అటు సింగూర్ నుండి ఇటు ఘనపురం ఆయకట్టకు నీళ్లు విడుదల చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఇటు కొండపోచమ్మ సాగర్ నుండి హల్దీ ప్రాజెక్టులోకి నీళ్లు వదిలితే దాదాపు నాలుగు మండలాల ప్రజలకు సాగునీటి కష్టాలు తప్పుతాయని, వెంటనే కొండపోచమ్మ సాగర్ నుండి సింగూర్ నుండి నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రజల నుంచి ఎన్నుకోబడ్డ ఎమ్మెల్యేను కాదని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, ప్రోటోకాల్ పాటించకుండా ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అవమానిస్తున్నారని, గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు జరిగాయా ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలకు కూడా గత ప్రభుత్వంలో సరైన గౌరవం ఇచ్చి కార్యక్రమాలు చేయించిన ఘనత కేసీఆర్ దే అన్నారు.ఇప్పటికీ మెదక్ జిల్లాలో 40 శాతం మందికి రుణమాఫీ కాక, సన్న వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇవ్వకుండా మోసం చేసిన ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, మెదక్ జిల్లా కేంద్రంలో ఏడవ తారీఖు జరిగే ధర్నా కార్యక్రమానికి రైతులు నాయకులు కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మెదక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు క ృషా?రెడ్డి, బట్టి జగపతి, మాజీ జడ్పీటీసీలు మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలతో బలమైన భవిష్యత్


**తల్లిపాల వారోత్సవాలు, పోషకాహార దినోత్సవం పోస్టర్లను ఆవిష్కరించిన డి ఆర్ ఓ పద్మజ రాణి**




**సంగారెడ్డి , ఆగస్టు 4 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తల్లిపాల వారోత్సవాలు పోషకాహార దినోత్సవం పోస్టర్లను డి ఆర్ ఓ పద్మజ రాణి , జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారిణి లలితా కుమారి , జడ్పీ సీఈఓ జానకి రెడ్డి , పి డి డి ఆర్ డి ఓ జ్యోతి , జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. నాగనిర్మల, సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందరరేగా డి ఆర్ ఓ పద్మజ రాణి మాట్లాడుతూ... తల్లి పాలు త్రాగడం వల్లన శిశువుల ఎదుగుదల బాగుంటుందని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా బరువు తక్కువగా పుట్టిన శిశువులకు తల్లి పాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు . ఆగస్టు నెలలో తల్లి పాల వారోత్సవాలు , పోషకాహార దినోత్సవం జరుపుకుంటారని, తల్లి పాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7 వరకు జరుపుకుంటారని ప్రపంచ తల్లిపాల వారంగా కూడా పిలుస్తారన్నారు . ఈ వారం తల్లి పాల ప్రాముఖ్యత, పిల్లల పెరుగుదలకు తల్లి పాలు ఎంత ముఖ్యమో అవగాహన కల్పించడం జరుగుతుందని, తల్లి పాల వారోత్సవాలు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాలను ప్రోత్సహించడానికి ,శిశువుల ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటామని తెలిపారు. ఈ వారంలో తల్లి పాల ప్రాముఖ్యత, అందులో ఉన్న పోషక విలువలు, శిశువులకు తల్లి పాలు అందించడంవల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు . అదే విధంగా, పోషకాహార దినోత్సవం ద్వారా చిన్నారుల్లో ప్రాధాన్యతనుఅవగాహన కార్యక్రమాలద్వారావివరించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు ,సి డి పి ఓ లు తదితరులు పాల్గొన్నారు .

# పేకాట రాయుల అరెస్టు

**ఇన్నోవా కారు రెండు మోటార్ సైకిల్ మొబైల్స్ 5 నగదు సీజ్.**



**చిన్నశంకరంపేట (ప్రజా జ్యోతి)** నమ్మదగిన సమాచారం మేరకు నలుగురు పేకాట రాయులను పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు. సోమవారం చిన్నశంకరంపేట మండలం గవ్వల పల్లి ఎక్స్ రోడ్ రైతు వేదిక వెనకాల పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు చిన్న శంకరంపేట పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి రైడ్ చేయగా, అందులో నలుగురు వ్యక్తులను పట్టుకోగా, మరో ముగ్గురు వ్యక్తులు పారిపోయారని తెలిపారు. పేకాట ఆడుతున్న వ్యక్తుల నుండి ఇన్నోవా కారు, రెండు మోటార్ సైకిళ్లు, ఐదు మొబైల్ ఫోన్లు, కొంత నగదును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నారాయణ గౌడ్ తెలిపారు. గ్రామాలలో ఎవరైనా జూదంకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నారాయణ గౌడ్ హెచ్చరించారు.

# ఆగస్టు 15, స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

**డిఆర్ఓ పద్మజరాణి.లి**




**సంగారెడ్డి , ఆగస్టు 4 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు చేయవలసిన ఏర్పాట్లపై జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) పద్మజ రాణి ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ముందస్తు సన్నాహక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పతాక ఆవిష్కరణ, గౌరవ వందనం, సాంస్కృతిక కార్యక్రమాలు, మెడికల్ టీమ్, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, బహిరంగ మైదాన ఏర్పాట్లు తదితర అంశాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ,రెవెన్యూ, పోలీస్, మున్సిపాలిటీ, విద్య, ఆరోగ్య, గ్రామీణాభివ ృద్ధి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిపిఎం బస్తీ బాట ప్రారంభం

**రహ్మత్ నగర్, సిద్దేశ్వర కాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు వెళ్లేందుకు గుంతలతో కూడిన రోడ్డుతో, డ్రైనేజీ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు**

**రహ్మత్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో నీటి సమస్య తీర్చాలి**

**రహ్మత్ నగర్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు అంగన్వాడీ, బస్తీ దవాఖాన మంజూరు చేయాలి**

**ఇళ్ళు నిర్మించుకుని, పట్టాలున్న వారికి ఇంటి నెంబర్ ఇవ్వాలి**

**సిపిఎం బస్తీ బాటలో ప్రజల వినతి**



**జహీరాబాద్,ఆగష్టు 04( ప్రజా జ్యోతి న్యూస్ )** క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్క రించడంలో పాలకులు అధికారులు పట్టించు కోవడం లేదని, ప్రజలు సమస్యలతో సతమత మవుతున్న సమస్యల పరిష్కరించడానికి ప్రభుత్వం అధికారులు చొరవ చూపకపోవడం సమస్యల పరిష్కారానికి ముందుకు రాక పోవడం సరైనది కాదని సమస్యల పరిష్కా రానికి చొరవ తీసుకోవాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం బస్తి బాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రహమత్ నగర్ కాలనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిసరాలను పరిశీలించి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గాలి వదలడం సరైనది కాదని, మురికి కాలువలు రోడ్ల సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రత్యేకించి రహమత్ నగర్ రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో అత్యవసర పరిస్థితుల్లో వెళ్లడానికి కూడా హాస్పిటల్ వెళ్లడానికి కూడా ఇబ్బందికరంగా మారిందని రాత్రి అయితే పెద్ద ఎత్తున ఇబ్బందులు గురవుతున్నారని కొంచెం వర్షం పడ్డ కూడా నడిచే పరిస్థితి లేదనే ఆటోలు కూడా బోల్తపడుతున్నాయని, రహమత్ నగర్ డబల్ బెడ్ రూమ్ లలో వందలాది మంది కుటుంబాలు జీవిస్తున్నారని అక్కడ బస్తీ దవాఖాన, అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రోడ్లు మురికి కాలువల సమస్య పరిష్కరించాలని ఇల్లు నిర్మించుకొని పట్టా సర్టిఫికెట్లు ఉన్నవారికి ఇంటి నెంబర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సలీముద్దీన్ ముత్తబీర్ బాల్ రాజ్ నరేష్ కిరణ్ భార్గవ్ తేజ సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ఇంటింటి ప్రచారం

**అందోలు, ఆగస్టు 4, (ప్రజా జ్యోతి):** మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా భారతీయ జనతా పార్టీ నేత ృత్వంలో చేపట్టిన అభివ ృద్ధి సంక్షేమ పథకాలను వట్టిపల్లి మండల కేంద్రంలో సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు. మండల అధ్యక్షులు అశోక్ కుమార్ నేత ృత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాల ఇంటింటి ప్రచారంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ అందోల్ అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ భాజపా చేపట్టినటువంటి అభివ ృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటి ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అశోక్ కుమార్, కన్వీనర్ మఠం చంద్రశేఖర్ లు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ నాయకత్వంలో భాజపా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటి ప్రచారం చేయడం కోసమే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. స్థానిక ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రతి బూతులో ప్రచారం చేసి లోకల్ బాడీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా



కౌన్సిల్ మెంబర్ సురేష్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పట్లోళ్ల అరవింద్ పటేల్, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శిలు యాదయ్య, నగేష్ చారి, సీనియర్ నాయకులు శివమూర్తి, నర్సింలు, నాగరాజు, వినయ్, ఆంజనేయులు, సోషల్ మీడియా కన్వీనర్ శశిధర్, పాలడుగు ఉప సర్పంచ్ ఆగమయ్య, టీ సంగమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# షావుభాయిని పరామర్శించిన ఎమ్మెల్యే

కొల్చారం (ప్రజాజ్యోతి) బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరే పశుపతిరావు, అరె రవీందర్ రావు ల మాత ృమూర్తి షావుభాయి అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటీ సునీత లక్ష్మారెడ్డి సోమవారం ఆరె షావుబాయి ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరే షావుబాయి



కుటుంబ సభ్యులు మాట్లాడుతూ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని మా కుటుంబ సభ్యులందరికీ పరామర్శించి, మనో ధైర్యాన్ని కల్పించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షులు తునుకులపల్లి సంతోష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో 19న ఆశ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ)

**జిల్లా మహా సభలను జయప్రదం చేయండి**

**కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం సిఐటియు జిల్లా కార్యదర్శి జి.సాయిలు**



**జహీరాబాద్,ఆగష్టు 04( ప్రజా జ్యోతి న్యూస్ )**కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కా రానికి పోరాటమే మార్గమని పోరాటాల ద్వారానే హక్కులు సాధించ బడతాయని పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని కార్మికులు పోరాటా లకు సిద్ధం కావాలని జహీరాబాద్ లో ఈ నెల 19న నిర్వహించే ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి. సాయిలు పిలుపునిచ్చారు. సోమవారం శ్రామిక్ భవన్ లో నిర్వహించిన ఆశ వర్కర్ల విస్త ృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కార్మికులు పోరాటాలు నిర్వహించ కుండా హకులు రాలేదని పోరాటాల ద్వారానే కార్మికులు హక్కులు సాధించుకున్నారని అందులో భాగంగా 400 రూపాయల వేతనం ఉన్న ఆశా వర్కర్స్ ఈరోజు 9000 పైబడిగా వేతనాలు తీసుకోవ డానికి పోరాటమే కారణమని ప్రస్తుతం వస్తున్న వేతనాలు ఉన్న ధరలకు అనుగుణంగా సరి పోక ఆశ వర్కర్లు, కార్మికులు పెద్ద ఎత్తున ఇబ్బందులు గురవుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం సరైనది కాదని తక్షణమే కనీస వేతనం 26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. జహీరాబాద్ లో ఈనెల 19 జరిగే ఆశా వర్కర్స్ జిల్లా మహా సభలలో ఆశా వర్కర్స్ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని అన్నారు.మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, ఆశ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు వరలక్ష్మి, కార్యదర్శి యశోద, జిల్లా నాయకులు గంగా, నరసమ్మ, జహీరాబాద్ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు నందమ్మ శ్యామల లక్ష్మీ సంగీతా తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**చిన్నశంకరంపేట(ప్రజాజ్యోతి)** మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండల కేంద్రంలో గుర్తుతెలియని వ్యక్తి మ ృతదేహం లభించింది. సోమవారం ఉదయం స్థానిక జీకే వైర్ సమీపంలో మగ వ్యక్తి మ ృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నారాయణ గౌడ్ ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మ ృతుడు ఎవరు, అనేది తెలియాల్సి ఉంది. అయితే గత కొన్ని రోజులుగా రోడ్డుపై తిరుగుతున్న మతిస్థిమితం లేని వ్యక్తిగా అనుమానిస్తున్నారు. మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు నారాయణ గౌడ్ తెలిపారు



# రైతు సంక్షేమమే ధ్యేయంగా

**భూ భారతి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ (ప్రజాజ్యోతి )**భూ భారతి చట్టం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో తన భూమికి పట్టాదార్ పాస్ పుస్తకం లభించిందని తాటికొండ లక్ష్మి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. సోమవారం ప్రజావాణి హాల్లో శంకరంపేట మండలం చెన్నంపేట గ్రామానికి చెందిన తాటికొండ లక్ష్మి 01 ఎకరం 25 కుంటలు భూమికి సంబంధించిన ధరణిలో ఉన్న సమస్యలను భూ భారతి చట్టం ద్వారా నివృత్తి చేసి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేసేందుకు రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకున్నారు. సోమవారం ప్రజావాణి హాల్లో తాడికొండ లక్ష్మికి తన భూమికి సంబంధించి పట్టాదార్ పాస్ పుస్తకం కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని అర్హతలు ఉన్నవారికి ధరణి సమస్యను పరిష్కరించి భూ భారతి నిబంధనలను అనుసరిస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా నిజమైన హక్కుదారులకు భూమిని చెందే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ధరణిలో ఉన్న సమస్యను పరిష్కరించి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేసేందుకు చర్యలు తీసుకున్న కలెక్టర్ కు తాటికొండ లక్ష్మి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి డ్రగ్స్ పై సారధి కళాకారుల చేత ప్రజలకు అవగాహణ



**చిన్నశంకరంపేట(ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లా కలెక్టర్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం చిన్న శంకరంపేట మండలం, శాలిపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల చేత ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తు బండ్లు నడపాలని ప్రజలకు టీం కోఆర్డినేటర్ శివల్ల కృష్ణ? ఆధ్వర్యంలో అవగాహణ కల్పించారు.గంజాయి డ్రగ్స్ కు యువత బానిస కావద్ద ని పరిసరాల పరిశుభ్రత, “బడిబాట” కార్యక్రమంలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోకి పంపాలని ప్రయివేటు బదులకు పంపి అప్పుల పాలు కావద్దు అని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించు కోవాలని అన్నారు.ఈ కళ ప్రదర్శనలో టీమ్ కోఆర్డినేటర్ శివొల్ల కృష్ణ?, ఆస రామారావు,ఎల్లయ్య, కమ్మరి నర్సయ్య,ఎల్ల సిద్ధులు, ఎల్లయ్య,శేఖర్, విజయలక్ష్మి, మాధవి పాల్గొన్నారు.

# రంగంపేట ఫామ్ హౌస్ పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**9 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్**



**మెదక్ ప్రజాజ్యోతి ( కొల్చారం) :** ఫామ్ హౌస్ లో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడిచేసి 9 మందిని అరెస్ట్ చేసి నగదు, బాక్స్ స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొల్చారం మండలం రంగంపేట గ్రామ పరిధిలోని అరిగే రమేష్ ఫామ్ హౌస్ లో కొందరు పేకాట ఆడుతున్నారని సమాచారంతో మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న తొమ్మిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం వారిపై కొల్చారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పేకాట స్థావరంలో రూ. 32,206 నగదు, 07 సెల్ ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ వివరించారు. పట్టుబడిన వారిలో అరంట సురేష్, మండపతి వీరబాదం,ఆకుల లింగం, బట్టి జీవయ్య, శితం భూమయ్య, మన్నే జంగం, ఊరడి సత్యం, మన్నే రాజా గౌడ్, బైజమొల్ల శేఖర్ ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.

## ఎంపీ సహకారం తో సోలార్ సెంటర్ లైట్ బిగింపు



**కొల్చారం( ప్రజాజ్యోతి )మండల** కేంద్రం కొల్చారం గ్రామంలో కూరగాయల మార్కెట్ వద్ద మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సహకారంతో అందించిన సోలార్ సెంటర్ లైటింగ్ ను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చింతల యాదగిరి, కొల్చారం గ్రామ బిజెపి బూత్ అధ్యక్షుడు తమ్మలి సంతోష్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు రాజు గారి కృష్ణ?, మైనార్టీ మోర్చా ఎండి ఖలీల్,మాజీ సర్పంచ్ ఉమా రాజా గౌడ్, గ్రామ కారోబార్ వడ్ల ప్రభాకర్, ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ ఆశన్న గారి అంజయ్య, చంటయ్య, మోల్ సాబ్, చింతల కిష్టయ్య, చింతల రాములు, ఎండుగుల దుర్గయ్య, పిట్ల అరవింద్, మ్యాదరి యాదగిరి, చౌరీ గారి సంతోష్, గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు.

## 60 సీఎం ఆర్ ఎఫ్ చెక్కు పంపిణి



**కొల్చారం (ప్రజాజ్యోతి )** 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మృతుడు సంతోష్ సతీమణి రేణుక కు సోమవారం కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులవారి మల్లేశం గౌడ్ అందించారు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి సహకారంతో కొల్చారం మండలం వరిగుంతం కుడి చెరువు తాండ కు చెందిన రామావత్ సంతోష్ మరణించిన సందర్భంలో వారికి ఆసుపత్రి కైనా ఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 60 వేల రూపాయల చెక్కును కొల్చారం మండల కేంద్రంలో వారి భార్య అయిన రేణుకకు అందించారు. ఇట్టి కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్,మండల ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న షాపూర్ యువకుడు




**రాయికోడ్ ఆగస్టు 4 (ప్రజాజ్యోతి)** మండలంలోని షాపూర్ గ్రామానికి చెందిన యువకుడు త్రిశూల్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. సుధాకర్ రావు కులకర్ణి? రజినీ దేవి దంపతుల కుమారుడు మహేంద్ర యూనివర్సిటీలో పిహెచ్ డి పూర్తి చేసుకున్న సందర్భంగా వ్యవస్థాపకుడు ఆనంద్ మహేంద్ర చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందజేశారు. డాక్టరేట్ పట్టా సాధించిన షాపూర్ యువకుడికి కుటుంబ సభ్యుల తో పాటు విద్యావంతులు, మండల మరియు గ్రామ ప్రజలు అభినందించారు.

# ఉపాధ్యాయుల దీర్ఘ కాలిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలి






**సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి**

**పి ఆర్ టీ యు టీ ఏస్ మెదక్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ శ్రీనివాస్**

**మెదక్ (ప్రజాజ్యోతి )** పిఆర్ టీ యు టీ ఎస్ రాష్ట్ర శాఖ ఆదేశానుసారం సోమవారం హవేలీ ఘనపూర్ మండల అధ్యక్ష ప్రధాన , కార్యదర్శులో ఆధ్వర్యంలో మండల పరిధి లోనీ జెడ్పిహెచ్ఎస్ హవేలీ ఘనపూర్, జడ్పిహెచ్ఎస్ బూరుగుపల్లి , జక్కన్న పెట్ పిఎస్ , రాజ్ పెట్ జడ్పిహెచ్ఎస్ ,జడ్.పి.హెచ్.ఎస్ సర్దన, కూచన్ పల్లి పాఠశాలల్లో పి ఆర్ టీ యు టఏస్ 2025 సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంను ప్రారంభిం చారు .సభ్యత్వ నమోదులో భాగముగా హవేలీ ఘనపూర్ మండలంలోని వివిధ పాఠశాలలను వారు సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకుని. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్దేశించి మెదక్ జిల్లా పిఆర్టియు టీఎస్ అధ్యక్షులు తాళ్ళ శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2023 జూలై 1 నుండి అమలు చేయాల్సిన పిఆర్సి ఇప్పటికే రెండు సంవత్సరాలు గడిచినా నివేదిక వెలువరించకపోవడం అన్యాయమని, వెంటనే పిఆర్సి నివేదికను బహిర్గత పరిచి ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల తో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్ ను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న రిటైర్మెంట్ అయినా ఉపాధ్యాయుల, ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని, జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్, టి జి జి ఎల్ ఐ ఫైనల్ పేమెంట్స్ మరియు సరెండర్ లీవ్స్ తదితర పెండింగ్ బిల్లుల అన్నింటినీ వెంటనే విడుదల చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలానికి వేతనాలు వెంటనే చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు పరచి ఒపీ ఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి నెలకు 7 వేల కోట్ల రూపాయలు పెండింగ్ బిల్లుల గురించి విడుదల చేస్తా అని ఇచ్చిన హామీ ప్రకారం వాటిని వెంటనే విడుదల చేసే విధంగా ఆర్థిక శాఖకు ఉత్తర్వులు జారీ చేయాలని వారు ఈ కార్యక్రమంలో అన్నారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి,రాష్ట్ర బాధ్యులు త్యార్ల శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి నందవరం రఘుబాబు, మండల ఉపాధ్యక్షులు సంతోష్ కుమారు . సంతోష్. లక్ష్మీకాంతం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## గజ్వేల్ లోని ఎస్టి హాస్టల్ కు ప్రహరీ గోడ నిర్మించాలి.

**సిద్దిపేట( ప్రజా జ్యోతి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు విషపూరిత సర్పాలు,క్రిమి కీటకాలనుంచి ప్రమాదం ఉన్నందున ప్రహరీ గోడ నిర్మించి విద్యార్థులకు రక్షణ కల్పించాలని సోమవారం నాడు గ్రీవెన్స్ లో అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ కు డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి వినతిపత్రం ద్వారా కొరారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి అదనపు కలెక్టర్ ద ృష్టికి ఎస్టీ హాస్టల్లో మూడవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు 46 మంది విద్యార్థులు చదువుకుంటున్నందున హాస్టల్ భవనం కుడా శిథిలావస్థలో ఉండి వర్షం పడితే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని అభద్రత మధ్య కాలం వెళ్ళదిస్తున్న పరిస్థితి ఉన్నది.దోమ తెరలు లేవు,ప్యాన్లు కుడా సరిగ్గా తిరగటం లేదు గ్లాసులు,ప్లేట్లు ఇంతవరకు ఇవ్వలేదు కాస్మోటిక్ చార్జిలు కుడా మూడు నెలలుగా అగిపొయినందున వెంటనే ఈ సమస్యలు




పరిష్కరించి విద్యార్థుల చదువుకునే వాతావరణం కల్పించవల్సిందిగా విజ్ఞప్తి చేశారన్నారు. కలెక్టర్ స్పందిస్తూ డిటిడబ్లూఓ ను పిలిచి గజ్వేల్ ఎస్టి హస్టల్ ఎడ్యూకేషన్ హబ్ లో ఉన్నదా సపరేట్ గా ఉన్నదా అని అడగతంతో లేదు మేడమ్ సపరేట్ గా ఉన్నదని డిటిడబ్లూఓ సమాధానంతో వెంటనే ప్రహరి గోడ నిర్మించాలని అదేశించడం జరిగిందన్నారు

## మీనాక్షి నటరాజన్‌ను కలిసిన సాదుల పవన్ కుమార్



**నంగునూరు( ప్రజా జ్యోతి** ఢిల్లీ చలో కార్యక్రమంలో భాగంగా అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ సోమవారం ప్రత్యేకంగా కలిశారు. ఈ సందఠరేగా రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించారు. పార్టీలో యువతకు తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. పార్టీలో ఉన్న సమస్యలపై సాదుల పవన్ కుమార్ విశ్లేషణాత్మకంగా మీనాక్షి నటరాజన్ కు వివరించారు. మీనాక్షి నటరాజన్ ఆయన ఆవేదనను క్షుణ?ంగా విని, తగిన చర్యలు తీసుకోవడానికి అధిష్టానం ద ృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. యువ నాయకుల అభిప్రాయాలు పార్టీలో మార్పులకు దారి తీసేలా ఉండేలా చూసేందుకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

## జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు ఆదర్శం

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వేగం పెంచాలి**

**నిరంతరాయ విద్యుత్ సరఫరా దిశగా పటిష్ట చర్యలు**

**ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**ఫ్రైడే డ్రై డే సమర్థవంతంగా అమలు కావాలి**

**చేగుంట మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**మెదక్ ( ప్రజాజ్యోతి )**చేగుంట మండలంలో కసాన్ పల్లి గ్రామంలో సోమవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించి అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాల, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పనులను, పరిశీలించారు. ముందుగా మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్యా బోధన విధానాన్ని స్వయంగా పరిశీలించి సంత ృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు ఆదర్శవంతంగా నిలుస్తాయన్నారు.గర్భిణీలకు చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించడంలో రాజీ పడేది లేదని ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారం పోషకాహారం అందించాలన్నారు, అనంతరం ఇందిరమ్మండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ పేదవారికి సొంత ఇంటి కల నెరవాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని అత్యంత నిరుపేదలకు అన్ని అర్హతలు పరిశీలించి ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని త్వరితగతిన ఇండ్లు నిర్మించుకొని దశలవారీగా బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో పర్యటించి ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసర పరిశుభ్రతపై తీసుకోవాల్సిన చర్యలను, పంచాయతీ సెక్రెటరీ, ఆశ కార్యకర్తలకు వివరిస్తూ మీరు నిల్వ లేకుండా చూడాలని దోమల లార్వాలను సమూలంగా నిర్మూలించేందుకు ఆయిల్ బాల్స్ వేయడంతో పాటు, ఫాగింగ్ చేయించాలన్నారు. తదుపరి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిశీలించి సబ్ స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యే విధానాన్ని సంబంధిత విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు నిరంతరాయ విద్యుత్ అందించడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని సబ్ స్టేషన్ లో సమస్యలు తలెత్తకుండా అందుబాటులో ఉంటూ విద్యుత్ సరఫరాను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక



**సిద్దిపేట ( ప్రజా జ్యోతి )** సోమవారం సిద్దిపేటలోని నీలకంటేశ్వర దేవస్థాన యువజన సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలలో ఔట్సోర్సింగ్ ఉద్యోగి బిక్షపతిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నందుకు ఔట్సోర్సింగ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులైన ఉపాధ్యక్షులు పొన్నమల్ల యాదగిరి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు రాజమౌళి ఔట్సోర్సింగ్ ఉద్యోగులు గుండాల సాయి, బాబా మిట్టపల్లి కేశవులు పాల్గొన్నారు